7TV ఫోకస్ న్యూస్

విలేకరులు కావలెను

7TV ఫోకస్ న్యూస్

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న 7tv ఫోకస్ న్యూస్ పత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 94906 17567

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 13 శుక్రవారం , జూలై 31, 2026 , పేజీలు - 5 వెల : 2 /-



భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సి.ఎస్. ఆదేశం

హైదరాబాద్,జూలై 30 : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మరో రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున చేపట్టాల్సిన

మిగతా2లో...

కూరగాయల సాగును ప్రోత్సహించండి

- సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి
- ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి
- నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ

హైదరాబాద్,జూలై 30 : రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా2లో...





అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై 30 : అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మిగతా2లో...

వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

- లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు



న్యూఢిల్లీ,జూలై 30 : వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం

మిగతా2లో...

హిందుత్వ అంటే మన జీవనవిధానం

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యి



విజయవాడ,జూలై 30 :హిందుత్వం అంటే మతం కాదని.. జీవన విధానమని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. దేశభక్తి సమాజ ఐక్యత లోపిస్తే దేశం వెనకపడుతుందని పేర్కొన్నారు. గురువారం కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో 'కర్మవీరులారా కదిలి రండి' గీతం ఆవిష్కరణ, విద్యార్థులతో మాటామంతిలో పాల్గొని

మిగతా2లో...

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

- దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

భద్రాద్రి కొత్తగూడెం,జూలై 30 : పేదలకు ఇంటిచింత లేకుండా చేయాలనే ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విడతల వారీగా పేదలందరికి ఇంటికలను సాకారం చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల



నిధులతో నూతనంగా నిర్మించిన

మిగతా2లో...

మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

- ప్రధాని పదవికి మోడీ రాజీనామా చేస్తేనే మంచిది
- రాష్ట్రాల్లో విద్యార్థులను వేధిస్తే మళ్లీ ఆందోళన తప్పదు
- కాక్రోచ్ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక



వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన



హైదరాబాద్ ,జూలై 30 : తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

మిగతా2లో...

వర్షాలతో రైతులకు ఊరట

- ఆరుతడి పంటల ప్రోత్సాహానికి చర్యలు
- రైతుల జీవనోపాధికి సంబంధించి పలు సూచనలు
- సిఎంకు సమర్పించిన నివేదికపై చిన్నారెడ్డి వివరణ



హైదరాబాద్ ,జూలై 30 : గత మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ వర్షాలతో లభించిన తేమను, అందుబాటులోకి వచ్చిన నీటిని సమర్థవంతంగా వినియోగించుకొని ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటలను విజయవంతంగా సాగు చేసుకునేలా ప్రభుత్వం అమలు చేయదగిన ఆచరణాత్మక సూచనలను కమిటీ ప్రభుత్వానికి అందజేస్తుందని చెప్పారు. అనంతరం వివిధ శాఖల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా రూపొందించిన నివేదికలోని ముఖ్యాంశాలను కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నివేదికలో తక్షణ, మధ్యకాల, దీర్ఘకాల కార్యాచరణ ప్రణాళికలతో పాటు రైతుల జీవనోపాధి పరిరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, పశుగ్రాస భద్రత, గ్రామీణ ఉపాధి కల్పన వంటి అంశాలపై సమగ్ర సిఫార్సులు చేశారు. రాష్ట్రంలో సాధారణ నైరుతి రుతుపవనాల వర్షపాతం 740.60 మిల్లీమీటర్లు

మిగతా2లో...

నేను విద్యాశాఖకు ఎందుకు రాజీనామా చేయాలి?: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ,జూలై 30 : 2034 వరకు తెలంగాణ సీఎంగా తానే ఉంటానని రేవంత్‌రెడ్డి అన్నారు. ఫిన్లాండ్, జర్మనీ టీచర్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యా యులతో ఆయన సమావేశమై మాట్లాడారు. "నేను విద్యాశాఖకు ఎందుకు రాజీనామా చేయాలి? పిల్లలకు అల్పాహారం అందించినందుకు రాజీనా మా చేయాలా? ఐటీఐలను కాకుండా ఏటీసీలను ఏర్పాటు చేసినందుకా? మండలాల్లో విద్యాభి వృద్ధికి ఏం కావాలో ఉపాధ్యాయులు సలహాలు ఇవ్వండి. టీచర్ల సలహాలను అధికారులు అమలు చేస్తారు. విద్యారంగంపై ఖర్చు పెట్టడానికి నాకు ఇబ్బంది లేదు." అని అన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు.ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక పక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశిరచారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక పక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.

కూరగాయల సాగును ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్పిం÷-రక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి? పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షిం చేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలను పరిరక్షించేందుకు రూపొందించిన రాష్ట్ర స్థాయి సమగ్ర కార్యాచరణ నివేదికను నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గురువారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బోధి సెంటర్ లో అందజేశారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ సీనియర్ అధికారులు కృపాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం మీడియా సెంటర్ లో నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో ఏర్పడే సవాళ్లను ముందుగానే అంచనా వేసి, వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. రైతులకు నష్టం తగ్గించేలా నీటి వినియోగంలో పొదుపు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, నాణ్యమైన విత్తనాల అందుబాటు, పశుగ్రాస భద్రత, ఉద్యాన పంటల విస్తరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు వంటి అంశాలకు నివేదికలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.

వర్షాలతో రైతులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కాగా, జూలై 27 నాటికి 234.80 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదై, సాధారణంతో పోలిస్తే సుమారు 30 శాతం లోటు నమోదైనట్లు కమిటీ పేర్కొంది. రాష్ట్రంలోని అత్యధిక జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టం కూడా గణనీయంగా పడిపోయినట్లు నివేదికలో వివరించింది. వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో సాగు విస్తీర్ణం తగ్గినందున, నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలకు బదులుగా కందులు, పెసలు, మినుములు, మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, నూనెగింజలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను గ్రామాల వారీ కార్యాచరణ ప్రణాళికతో విస్తృతంగా ప్రోత్సహించాలని కమిటీ సూచించింది. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను 75 శాతం వరకు సబ్సిడీపై రైతులకు అందించాలని సిఫార్సు చేసింది. వరి సాగును నీటి లభ్యత ఆధారంగా పరిమితం చేయడంతో పాటు డ్రిప్, స్పిం÷-రక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని, బ్రాడ్ బెడ్ అండ్ ఫరో, రిడ్జ్ అండ్ ఫరో, మల్చింగ్, వర్షపు నీటి సంరక్షణ, ఫార్మ్ పాండ్లు, భూగర్భ జలాల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని నివేదిక సూచించింది. ఉద్యాన పంటల సాగును విస్తరించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని కమిటీ అభిప్రాయపడింది. తక్కువ వ్యవధి కూరగాయల సాగు, ఆయిల్‌పామ్, పండ్ల తోటలు, పట్టుపరిశ్రమ ఆధారిత సాగును ప్రోత్సహించాలని, డ్రిప్ ఇరిగేషన్, శాశ్వత పందిళ్లు, షేడ్‌నెట్ హౌస్‌లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు సబ్సిడీలు అందించాలని సూచించింది. పశుసంవర్ధక రంగంలో పశుగ్రాస కొరత తలెత్తకుండా జిల్లా వారీగా పశుగ్రాస బ్యాంకులు ఏర్పాటు చేయడం, మేత పంటల సాగును విస్తరించడం, సైలేజ్, హే తయారీ, అజోల్లా సాగు, పశుగ్రాస విత్తనాల పంపిణీ, అవసరమైతే పశు శిబిరాల నిర్వహణ, పశువులకు తాగునీటి వసతుల కల్పన వంటి చర్యలు చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసింది. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జలాశయాల్లోని నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత కల్పించాలని నివేదిక పేర్కొంది. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, శాస్త్రవేత్తలు సమన్వయంతో రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సాంకేతిక సూచనలు నిరంతరం అందించాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ సూచించింది. అదేవిధంగా, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, వర్మీ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు, పంటలు, తాగునీరు, పశుగ్రాసం, విద్యుత్ సరఫరా, ప్రజారోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైతే మార్కెట్ జోక్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపాదించిన ఈ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తక్షణమే అమలు చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల జీవనోపాధి, తాగునీటి భద్రత, పశుగ్రాస లభ్యత, గ్రామీణ ఉపాధి పరిరక్షణతో పాటు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత స్థిరంగా నిలబెట్టవచ్చని కమిటీ పేర్కొంది. కార్యాచరణ ప్రణాళిక అమలుకు సుమారు రూ.802.92 కోట్ల నిధులు అవసరమవుతాయని నివేదికలో అంచనా వేసింది.

గణేశుడు విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం

తయారీదారులను ఆదేశించిన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

హైదరాబాద్,జూలై 30 :గణేశుడు విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం చేయాలని తయారీదారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. వినాయక చవితి సమీపిస్తుంది. ఈ నేపథ్యంలో విగ్రహాల తయారీ దశ నుంచే భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని వారికి స్పష్టం చేశారు. గణెళిశ్ ఉత్సవాలపై హైదరాబాద్ పోలీసులు ముందస్తు సన్నాహాలు చేస్తున్నారు. అందుకోసం గురువారం నగర సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన విగ్రహ తయారీదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారికి సీపీ స్పష్టం చేశారు. గతేడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 23 వేల గణెళిశ్ విగ్రహాలను ప్రతిష్టించినట్లు వివరించారు. విగ్రహాల రవాణా సమయంలో గతేడాది నాలుగు ప్రమాదాలు జరిగాయని నగర సీపీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తప్పని సరి అని వారికి సూచించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని తయారీదారులను కోరారు. చిన్న విగ్రహాల ప్రతిష్టాపనపై భక్తులకు అవగాహన కల్పించాలని వివరించారు. విగ్రహాల తయారీ కేంద్రాల్లో సేఫ్టీ, సురక్షితమైన విద్యుత్ వైరింగ్ నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. దూల్‌పేట్, జల్‌పల్లి, మైలార్‌దేవ్‌పల్లి నుంచి విగ్రహాల రవాణాకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ సమయాల్లో భారీ విగ్రహాల రవాణాను నివారించాలని ఆదేశిం చారు. రవాణాకు ముందు స్థానిక ట్రాఫిక్ పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. విగ్రహాల బుకింగ్, రవాణా సమయం, మార్గాల వివరాలు ముందుగానే పోలీసులకు ఇవ్వాలని తయారీ దారులను ఆదేశించారు. భారీ విగ్రహాల రవాణాలో విద్యుత్ తీగలు, ఫ్లై ఓవర్లు, మెట్రో మార్గాలకు ఆటంకం కలగకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని



ఆదేశించారు. లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉప యోగించే క్రేన్లు, వాహనాలు సర్టి÷ఢ్ అయి ఉండాలని వారికి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వినాయకుని విగ్రహాల తయారీదా రులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

హిందుత్వ అంటే మన జీవనవిధానం

(మొదటి పేజీ తరువాయి)

వెంకయ్యనాయుడు ప్రసంగించారు. మంచి గీతాలు వినాలని, తద్వారా స్ఫూర్తిని పొందాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం మనందరికీ సమాధానమని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. శక్తివంతమైన భారత్ కావాలంటే యువతి, యువకుల పాత్రే కీలకమని ఉద్ఘాటించారు. మొబైల్ ఫోన్, యూట్యూబ్‌లపై యువత ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పుకొచ్చారు. యువత మంచి గురువును ఎంచుకోవాలని, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను ఎక్కువగా చదవాలని సూచించారు. యువత తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకునే స్థాయికి ఎదగాలని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్. పి లతో సి.ఎస్ సంజయ్ జాజు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ సి.వీ ఆనంద్, అడిషనల్ డీజీ భగవత్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, గురువారం రాత్రి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున జిల్లాల్లో పోలీసు వివిధ శాఖలతో సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రధానంగా, ఆయా జిల్లాలో వాటర్ ఫాల్స్, ప్రమాదకర ప్రదేశాలు ఉన్న పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఇప్పటికే, ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని, అవసరమైనప్పుడు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సీసీ రోడ్, లో – లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

పుణె,జూలై 30 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎద్దేవా చేశారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ బాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని నడిపే బాధ్యతను మరో నాయకుడికి అప్పగించాలన్నారు. ఢిల్లీలో నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత తొలిసారి తన స్వస్థలమైన మహారాష్ట్రకు అభిజీత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిజీత్ దీప్కే మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆందోళనలను విరమించిన తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరసనకారులను గుర్తించి వేధిస్తున్నాయని ఆరోపించారు. ఆయా ప్రభుత్వాలు వెంటనే ఈ వేధింపులను ఆపాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థులు, యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థుల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదన్నారు. యువత ఆగ్రహం ఒక్క మంత్రిపై కాదని, కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. యువతలో ఉన్న అసంతృప్తిని బీజేపీ ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతోందని అభిజీత్ విమర్శించారు. ఇలాగే విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటే ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని అభిజీత్ హెచ్చరించారు. వీరు ఉగ్రవాదులు కాదని, దేశ భవిష్యత్తని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును ఇలాంటి పరిస్థితులకు గురి చేస్తే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే అవసరమైతే ప్రభుత్వాన్నీ మార్చే ఉద్యమం చేపడతామని తేల్చిచెప్పారు. ఈసారి ఆందోళన మరింత భారీస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు.

ఢిల్లీ జంతర్‌మంతర్‌లో సీజేపీ నిరసన సందర్భంగా విద్యార్థులపై పె÷-లలెట్ గన్ వినియోగించిన ఘటనపైనా అభిజీత్ స్పందించారు. అమిత్ షా అయినా, మరెవరైనా సరే పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం సీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడంపై వచ్చిన విమర్శలను సీజేపీ వ్యవస్థాపకుడు తిప్పికొట్టారు. కార్యకర్తలు 36 రోజుల పాటు ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా కష్టపడి పోరాడారని, అలాంటి విజయం తర్వాత సంబరాలు చేసుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీజేపీ కూడా సంబరాలు చేసుకుంటుందని గుర్తు చేశారు. తమ కార్యకర్తలు బీజేపీ మాదిరిగా రహదారులను దిగ్బంధం చేయలేదన్నారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను పార్లమెంట్‌లో బీజేపీ సన్మానించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న తర్వాత ఆయనను సన్మానించడం ద్వారా బీజేపీ ఏ సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. పేపర్ లీక్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదని అభిజీత్ ఆరోపించారు.

సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ జనప్రియ అపార్ట్మెంట్స్



ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి ఒక్కరూ ఏమ్యురేషన్ పామును నింపి ఎశ్రీశీ లకు అందజేయాలని సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను కాపాడుకోవాలని ఇంకా ఫారం నింపి ఇవ్వనివారు తొందరగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డీఖ భీమరాజు గారు, అడబాల వెంకటరత్నం గారు, దీ=నా దీశ్రీఖ సోమేశ్వరరావు గారు,ఎశ్రీశీ లు మహాలక్ష్మి గారు, ప్రవీణ గారు ూఅతీ అసిస్టెంట్ సూపర్వైజర్ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

పరిగి వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.86.40 లక్షల మంజూరు

మంత్రి సవితమ్మ చొరవతో పరిగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సీఎజీఎఫ్ నిధులు మంజూరు



7 టీవీ ఫోకస్ న్యూస్,ప్రతినిధి అనంతపురం పెనుకొండ ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా, పరిగి మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ సిజిఎఫ్ కింద రూ.86.40 లక్షల నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఉ జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవితమ్మ తెలిపారు.ఆలయ పునర్నిర్మాణానికి మొత్తం రూ.1.08 కోట్ల అంచనా వ్యయానికి అనుగుణంగా సీఎజీఎఫ్ కమిటీ రూ.86.40 లక్షల మంజూరుకు ఆమోదం తెలిపిందన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.పరిగి ప్రాంత ప్రజలు, భక్తుల ఆకాంక్ష మేరకు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, దేవాదాయ శాఖ అధికారులు అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మ సూచించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులకు మంత్రి సవితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

పత్తికొండ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు

పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, సోలార్ ప్లాంట్, టమాటా ప్రాసెసింగ్ ప్లాంట్‌తో వేలాది మందికి ఉపాధి -- గంజాయి నిర్మూలనే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం



పత్తికొండ, జూలై 30(7టీవీ ఫోకస్ న్యూస్):పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గంలో సుమారు రూ.1,600 కోట్ల వ్యయంతో డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.2019లో ప్రభుత్వం మారడంతో అప్పటివరకు ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. అయితే తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, పెట్టుబడులు పెరుగుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వివరించారు. ఇటీవల స్వర్ణగిరిలో గోల్డ్ ప్లాంట్‌ను ప్రారంభించామని, ఆ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా సుమారు 800 మందికి ఉపాధి లభించిందన్నారు.అలాగే హోసూరు ప్రాంతంలో 2,000 ఎకరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా టమాటా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా యువతకు ఉపాధితో పాటు టమాటా రైతులకు గిట్టుబాటు ధరలు, మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన తొలి శ్వేతపత్రం గంజాయి నిర్మూలనపైనేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గంజాయి సాగు జరగకుండా, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టి యువత భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడం, కొత్త పరిశ్రమలను తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ప్రతి ఇంట్లో పేదరికం లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు తెలిపారు.

హోసూరులో నారా లోకేష్‌కు ఘన స్వాగతం

విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర





పత్తికొండ, జూలై 30 (7టీవీ ఫోకస్ న్యూస్):పత్తికొండ నియోజకవర్గంలోని హోసూరు గ్రామంలో గురువారం పర్యటించిన రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ను ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి, విద్యా రంగ బలోపేతం, ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై మంత్రి నారా లోకేష్‌తో తుగ్గలి నాగేంద్ర చర్చించారు. అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంబాబు, తుగ్గలి మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కే. వరలక్ష్మి, టీడీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు.

పత్తికొండలో చిరుధాన్యాల విప్లవానికి నాంది

మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం -- రైతుల ఆదాయ వృద్ధికి కొత్త ఊతం ఐఐఎంఆర్ డైరెక్టర్ డా. తార సత్యవతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





పత్తికొండ, జూలై 30 (7టీవీ ఫోకస్ న్యూస్)పత్తికొండ పట్టణంలోని సేవాలాల్ రైతు ఉత్పత్తిదారుల మ్యూచువల్లి ఆపరేటివ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డా. తార సత్యవతి ముఖ్య అతిథిగా హాజరై యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ శాస్త్రవేత్తలు సంఘప్ప, శ్రీనివాస్ బాబు, సేవాలాల్ సొసైటీ చైర్మన్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. తార సత్యవతి మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహించడం కాలానుగుణ అవసరమని అన్నారు. మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులు పండించిన చిరుధాన్యాలకు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేసే అవకాశం కలుగుతుందని, తద్వారా మార్కెట్లో మెరుగైన ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. పోషకాహార లోపాల నివారణలో చిరుధాన్యాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు తమ రోజువారీ ఆహారంలో వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ఇటువంటి ప్రాసెసింగ్ యూనిట్లు దోహదపడతాయని, గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి విస్తృత మార్కెట్‌ను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, సేవలాల్ ఉప చైర్మన్ చిన్న స్వామి నాయక్, సీఈవో రామాచారి, సేవాలాల్ సంఘ సభ్యులు, మహిళ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

75 ఏళ్ల వృద్ధుడి సొంత తోటలోనే 'ప్రాణభయం'

- కుమారులే చంపేస్తున్నారంటూ కన్నీటి గోడు.. ఫిర్యాదులు చేసినా రక్షణ ఏదీ?
- వయోవృద్ధుల రక్షణకు చట్టాలు, నియమాలు ఉన్నా.. అమలు ఎక్కడ?
- తహసీల్దార్ లేఖ.. కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదు.. అయినా స్థానిక పోలీసుల స్పందనపై ప్రశ్నలు







7 టీవీ ఫోకస్ న్యూస్: ఖమ్మం భద్రాద్రి జిల్లా వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన కుమారులే తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని ఓ 75 ఏళ్ల వృద్ధుడు కన్నీటి పర్యంతమవుతున్నాడు. తనకు జీవనాధారంగా ఉన్న సొంత భూమిలోని పామాయిల్ తోటలోకి వెళ్లేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పలుమార్లు పోలీసులను ఆశ్రయించినా తనకు తగిన రక్షణ లభించలేదని ఆరోపిస్తున్నాడు.అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జక్కుల అర్జున్‌కు ముగ్గురు కుమారులు ఉన్నారు. తన భార్య పక్షవాతంతో మృతి చెందిందని, ఆమె జీవించి ఉన్న సమయంలో కూడా కుటుంబ సభ్యుల నుంచి సరైన ఆదరణ లభించలేదని అర్జున్ కన్నీటి పర్యంతమవుతున్నాడు.వృద్ధాప్యంలో ఎవరి మీదా ఆధారపడకుండా జీవించాలని, తన స్వార్జిత భూమిలోని పామాయిల్ తోట ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగించాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నాడు.అశ్వారావుపేట మండలం ఆసుపాక రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 70/1లో సుమారు నాలుగున్నర ఎకరాల భూమి తనకు ఉందని, అందులో పామాయిల్ తోట ఉందని అర్జున్ చెబుతున్నాడు. అయితే తన ముగ్గురు కుమారులు తోటలోకి తనను వెళ్లనివ్వడం లేదని, తోటలోకి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నాడు. ఒకరిద్దరు కుమారులు తనపై దాడి చేసేందుకు ప్రయత్నించారని కూడా వృద్ధుడు ఆరోపిస్తున్నాడు. తహసీల్దార్ లేఖ రాసినా.. రక్షణ ఎక్కడ? ప్రాణహాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేశానని అర్జున్ చెబుతున్నాడు. తనకు రక్షణ కల్పించాలని అశ్వారావుపేట తహసీల్దార్ కూడా పోలీసులకు లేఖ రాసినట్లు పేర్కొంటున్నాడు. తన భూమికి సంబంధించి తహసీల్దార్ పొజిషన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చినట్లు చెబుతున్నాడు.అంతటితో ఆగకుండా తన సమస్యను కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు అర్జున్ తెలిపాడు. అక్కడ డీఎస్పీ స్థాయి అధికారి స్పందించినట్లు, అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం వెళ్లినట్లు బాధితుడు పేర్కొంటున్నాడు.అయినా తనకు రక్షణ కల్పించడంలో జాప్యం జరుగుతోందని వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వయోవృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏమి చెబుతోంది?ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలవుతున్నాయి.తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం--2007తో పాటు తెలంగాణలో అమల్లో ఉన్న వయోవృద్ధుల నియమాలు--2011 ప్రకారం వయోవృద్ధుల జీవితం, ఆస్తికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక బాధ్యతలు నిర్దేశించబడ్డాయి.నియమాల ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్ వయోవృద్ధుల జీవితం, ఆస్తి రక్షించబడేలా, వారు భద్రతతో, గౌరవంగా జీవించేలా చూడాల్సిన బాధ్యత కలిగి ఉంటారు.మరింత ముఖ్యంగా.. పోలీసులకు వయోవృద్ధుల ఫిర్యాదులు, సమస్యలను త్వరితంగా పరిష్కరించాల్సిన బాధ్యతను నియమాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఒంటరిగా జీవించే వయోవృద్ధులకు అవసరమైనప్పుడు పోలీసులు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సి ఉంటుంది.మరి.. 75 ఏళ్ల అర్జున్ పలుమార్లు ఫిర్యాదు చేశానని చెబుతున్న నేపథ్యంలో ఆయన ఫిర్యాదుపై పోలీసు రికార్డుల్లో ఏం ఉంది? తహసీల్దార్ రక్షణ కోరుతూ లేఖ రాసి ఉంటే..దానిపై తీసుకున్న చర్యలేంటి? ప్రజావాణి ఫిర్యాదు అనంతరం ఉన్నతాధికారుల నుంచి సమాచారం వెళ్లి ఉంటే.. స్థానిక పోలీస్ స్టేషన్ స్థాయిలో దాని పురోగతి ఏమిటి?బెదిరింపులపై చట్టం ఏం చెబుతోంది?ఒక వ్యక్తిని చంపుతామని బెదిరించడం సాధారణ విషయం కాదు. ప్రస్తుత భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 351 ప్రకారం వ్యక్తి ప్రాణం, ఆస్తి లేదా ఇతర హక్కులకు హాని చేస్తామని బెదిరించి భయాందోళనకు గురిచేయడం క్రిమినల్ బెదిరింపుగా పరిగణించబడే అవకాశం ఉంది. మరణం లేదా తీవ్రమైన గాయానికి బెదిరింపు అయితే మరింత తీవ్రమైన శిక్షకు నిబంధన ఉంది.అదేవిధంగా.. వృద్ధుడిపై నిజంగానే హత్యాయత్నానికి సంబంధించిన చర్యలు జరిగి ఉంటే, వాస్తవాలు మరియు ఆధారాల ఆధారంగా భారతీయ న్యాయ సంహితలోని హత్యాయత్నానికి సంబంధించిన నిబంధనలు కూడా పరిశీలించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుంది.అయితే ఏ సెక్షన్ వర్తిస్తుందో పోలీసులు దర్యాప్తు, ఆధారాల ఆధారంగా నిర్ణయించాల్సి ఉంటుంది.' చట్టాలు ఉన్నాయి.. అమలు ఎక్కడ?' వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం ఒక అంశమైతే.. వారిని బెదిరించడం, దాడి చేయడం, వారి జీవితం లేదా ఆస్తికి ప్రమాదం కలిగించడం మరో తీవ్రమైన అంశం.వయోవృద్ధుల సంక్షేమ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం తన సంపాదన లేదా తన ఆస్తి ద్వారా తనను తాను పోషించుకోలేని వయోవృద్ధుడు పిల్లల నుంచి నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకునే హక్కు కలిగి ఉంటాడు. అయితే అర్జున్ తనకు స్వంత జీవనాధారం ఉందని, తన భూమిలోని పామాయిల్ తోటను తానే అనుభవించాలను కుంటున్నానని చెబుతున్నందున ఆయన కేసులో ప్రధానంగా భద్రత, బెదిరింపులు, భూమి--తోటపై వాస్తవ స్వాధీనం వంటి అంశాలను అధికారులు విడివిడిగా పరిశీలించాల్సి ఉంది.అంతేకాదు.. వయోవృద్ధుడు తన ఆస్తిని ఎవరికైనా బదిలీ చేసి, తన ప్రాథమిక అవసరాలను చూసుకోవాలనే షరతు విధించిన సందర్భంలో ఆ బాధ్యత నెరవేర్చకపోతే, చట్టంలోని సెక్షన్ 23 కింద ఆ బదిలీని రద్దు చేసే అంశం కూడా పరిశీలించవచ్చు. అయితే అర్జున్ విషయంలో అలాంటి బదిలీ జరిగిందని ప్రస్తుతం నిర్ధారణ లేదు. అధికారుల ముందున్న ప్రశ్నలు ఇవే.. 75 ఏళ్ల వృద్ధుడు తనకు ప్రాణహాని ఉందంటూ పలుమార్లు ఫిర్యాదు చేశాడా?తహసీల్దార్ పోలీసులకు రక్షణ కోరుతూ లేఖ రాశారా?కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు నమోదైందా?అలా అయితే ఆ ఫిర్యాదులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేంటి?వయోవృద్ధుల జీవితం, ఆస్తిని రక్షించాల్సిన నిబంధనలు అమలవుతున్నాయా?వృద్ధుడు తన సొంత భూమి, పామాయిల్ తోటను అనుభవించకుండా ఎవరు అడ్డుకుంటున్నారు?వృద్ధుడి ఆరోపణలు నిజమైతే.. తదుపరి ప్రమాదం జరగకముందే పోలీసులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోకూడదు?ఇవే ఇప్పుడు అధికారులను సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలుగా మారుతున్నాయి.ఎస్పై స్పందన కోసం ప్రయత్నం.. అందుబాటులోకి రాలేదు.బాధితుడు చేస్తున్న ఆరోపణలపై అశ్వారావుపేట ఎస్పై వివరణ కోసం ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. దీంతో పోలీసుల వివరణను ఈ వార్తలో పొందుపరచలేకపోయాం. కలెక్టర్, ఎస్పీ స్పందించాల్సిన సమయం ఇదే తనకు ఆత్మరక్షణ కల్పించాలని, తన భూమిలోని పామాయిల్ తోటను తానే అనుభవించుకునేలా చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని 75 ఏళ్ల జక్కుల అర్జున్ జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నాడు.వృద్ధుడి ఆరోపణలు నిజమా? కుటుంబ వివాదం వెనుక అసలు కారణం ఏమిటి? పోలీసులకు చేసిన ఫిర్యాదులపై ఏం చర్యలు తీసుకున్నారు? తహసీల్దార్ లేఖపై పోలీసుల స్పందన ఏమిటి?ఈ అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్థాయిలో సమగ్రంగా పరిశీలించి.. ఒక 75 ఏళ్ల వృద్ధుడు తన సొంత భూమిలో కూడా భయంతో జీవించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో తేల్చాల్సిన అవసరం ఉంది.చట్టాలు పుస్తకాలకే పరిమితం కాకుండా.. ఆ చట్టాల ఉద్దేశం ప్రకారం వృద్ధుడికి భద్రత అందుతుందా?ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది సంబంధిత అధికారులే.

రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్

ప్రభుత్వానికి లేదు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కానీ ప్రాజెక్టులలోని అన్ని పంప ్లను ఆన్ చేసి, రిజర్వాయర్లను నింపుకోవా లనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శిం చారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడు తూ.. జూరాల నుం చి కిందున్న అన్ని రిజ ర్వాయర్లు, అన్ని పంప్ సెట్లు ఆన్ చేసుకోవా లి.. అన్ని రిజర్వాయర్లు నింపుకోవాలి.. తాగు నీటి అవసరాలకు మాత్రమే మేం నీళ్లిస్తాం.. వ్యవసాయానికి నీళ్లివ్వం అనే ధోరణిలో అధికారులు మాట్లాడు తున్నారు. దాదాపు నిన్న 45-50 వేల క్యూసె క్కుల పవర్ జన రేషన్ పేరు మీద నీళ్లు వదు లుతున్నరు.. కానీ ఉన్న రిజర్వాయర్లను నింపాలి పంపులు ఆన్ చేయాలనేది మాత్రం విస్మరించారని అన్నారు.గోదావరి, కృష్ణా నదు ల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కొన్ని పంపులు ఆన్ చేశారు.. మరికొన్ని చేయలేదన్నారు. నీళ్లు వచ్చినప్పుడు ఒడిసి పట్టుకోవాలి కానీ వదలన్నీ బంద్ అయినప్పుడు ఏం చేస్తరని ప్రశ్నించారు. వర దలు వచ్చి జూరాల నిండు తున్నా పంపులు ఆన్ చేయలేదన్నారు. రైతుల ంతా ధర్నా చేస్త ం.. మేమే ఆన్ చేసుకుం టమని ధర్నా చేస్తే నిన్న ఆన్ చేశారు. ఇన్‌ఫ్లో ఎంత ఉందో అవుట్ ఫ్లో కూడా అంతే పవర్ జనరేషన్ పేరు మీద మొత్తం కింది వెళ్లిపో తున్నయ న్నారు.ఎల్ నినో దృష్ట్యా గోదావరి, కృష్ణా నదుల నుండి కిందకి వృథాగా పోతున్న ప్రతి చుక్కను ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. సరైన సమయంలో స్పందించకపోతే పాలమూరు ఎడారి కాక తప్పదని అధికా రులు, ప్రభుత్వానికి హెచ్చరించారు.

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ : రానున్న మరో రెండు రోజుల పాటు తెలంగాణ లో భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణం కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం తీవ్ర వాయగుండం చత్తీస్‌ఘడ్ మీద కొనసాగు తుందని తెలిపారు. ఈ సంద ర్భంగా పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్,నిర్మల్, మంచిర్యాల, జగిత్యా లలో రెడ్ అలెర్ట్, నిజామాబాద్,కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయ శంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, వికా రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ ,మల్కాజ్గిరి, హైదరాబాద్,సిద్దిపేట్, హనుమకొండ, జనగా ం, వరంగల్,మహబూబాబాద్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నాలుగు రోజులు క్రితం వరకు 30శాతం మేరా లోటు వర్షపాతం ఉండగా నేడు ప్రస్తు



తం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల తో అధికారులు వెల్లడించారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కొనసాగుతున్న

గోదావరి జలాల ఎత్తిపోతలు



ధర్మారం: కాళేశ్వరం ప్రాజెక్టు అనుబంధ లింక్ -2 ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం లోని నంది పంప్ హౌస్ ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచి ఇక్కడి పంపు హౌస్ నుంచి నీటి ఎత్తిపోతల ప్రక్రియ మొదలుపెట్టిన విషయం తెలిసిందే.గురువార ం కూడా నీటి ఎత్తిపోతలు కొనసా గాయి. 1, 4,5,6 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తు న్నారు. ఒక్కో మోటార్ ద్వారా 3,150 క్యూసె క్కుల చొప్పున మొత్తం 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసి నంది రిజర్వాయర్ లోకి ఎత్తి పోస్తున్నా రు.అనంతరం అదే పరిమాణంలో నంది రిజ ర్వాయర్ క్రక్ష్ గేట్ల ద్వారా జలాలు ఏడో ప్యాకే జీ జంట సొరంగాల ద్వారా కరీం నగర్ జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీ పూర్ గాయ త్రి పంప్ హౌస్ లోకి వెళుతుంది. ఆ పంప్ హౌస్ లోని నాలుగు బహుబలి మోటార్లను ఆన్ చేసి అక్కడ నుంచి వరద కాలువ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీటిని తరలిస్తున్నారు.

యజ్ఞవరాహస్వామి ఆలయ వార్షికోత్సవం



కమాన్ చౌరస్తా: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని యజ్ఞవరాహస్వామి క్షేత్ర వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం మహాపూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్యహో మం, సర్వదైవత్య హోమం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య చేపట్టారు. అనం తరం మహాపూర్ణాహుతి, కళావాహనం, నీరా జనం, మహదాశీర్వచనం కార్యక్రమా లను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞవరాహస్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు యజ్ఞవరాహ క్షేత్ర అధికారిక వెబ్‌సె ట్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మాల్లో సర్వ వేదిక సంస్థానం ట్రస్ట్ శ్రీభాష్యం వరప్రసాద్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ నోటిఫికేషన్‌పై అభ్యర్థుల ఆగ్రహం



సుమారు 20 వేలకు బదులు కేవలం 7437 పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేయడం, వయోపరిమితి 36 సంవత్సరాలు పెంచకపో వడంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఆందోళనకు పిలుపు ఇవ్వడంతో పోలీ సులు వారిని అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం నిన్న 7434 పోలీస్ పోస్టుల భర్తీకి నోటి ఫికేషన్ విడుదల చేసింది. దీనిపై తెలంగాణ పోలీస్ నిరుద్యోగ జేఏసీ మండిపడింది. 20 వేల ఖాళీలుటే తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందని జేఏసీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వయో పరిమితి పెంచకపోవడంతో ఎంతో కష్టపడి ప్రిపేరవుతున్న చాలామంది అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ఆందోళనకు పిలుపు ఇవ్వడ ంతో తెలంగాణ పోలీస్ నిరుద్యోగ జేఏసీ ప్రతి నిధులు ఆకాశ్, ఇంద్రా నాయక్, నవీన్ పట్నా యక్, శింబు, భూక్యా కుమార్‌లను పోలీసు లు అరెస్ట్ చేసి సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

ఆగస్టు 5న శాంతియుత ర్యాలీ

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఎ ్ కేషన్లు విడుదల చేయాలని కోరుతూ తెలం గాణ నిరుద్యోగుల జేఏసీ ఆగస్టు 5న శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చింది. రాష్ట్రం లోని పోటీపరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థు లు, విద్యార్థులు ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరింది. 20 వేల ఎస్సై, పీసీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎస్సైకి 38, పీసీకి 36 సంవత్సరాల వయోపరిమితి పెం చాలి. జీవో నంబర్ 46 రద్దు చేయాలి. రోడు ్డపై పడేసిన టీజీపీఎస్సీ ఓఎంఆర్ షీట్లపై విచారణ చేయాలి. మెగా డీఎస్సీ , గ్రూప్1, 2, 3, 4, విద్యుత్ రంగంలో తదితర ప్రభు త్వ ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆచరణలోచేపట్టామని జేఏసీ వెల్లడించింది.

సమాజం పోలీసుల సమిష్టి కృషితోనే

మానవ అక్రమ రవాణాను అడ్డుకోగలం



హైదరాబాద్: సమాజం, పోలీసుల సమిష్టి కృషితోనే మానవ అక్రమ రవాణాను అడ్డుకో గలమని ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. సునీతా కృష్ణన్ అన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీ లో గురువారం "మానవ అక్రమ రవాణా సురక్షిత వలస " అనే అంశంపై పద్మశ్రీ డా. సునీతా కృష్ణన్ మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో ప్రసంగించిన ఆమె మానవ అక్ర మ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరి స్తున్న సంఘటిత నేరమని పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా అనేది ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతోందని ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీతా కృష్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. లైంగిక దోపిడి, బాల కార్మికత్వం, బలవంతపు భిక్షాట నం, అవయవాల అక్రమ రవాణా, సైబర్ మోసాలు, నకిలీ విదేశీ ఉద్యోగాల పేరుతో జరిగే అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండా లని సునీతా కృష్ణన్ సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఆన్‌లైన్ గ్రూమింగ్, జూవీ వంటి సైబర్ ముప్పులను వివరించి, బాధితుల రక్షణ, పున రావాసం, సమర్థవంతమైన దర్యాప్తు కోసం సూత్రాలను సమిష్టిగా అమలు చేయాలని సునీత పిలుపునిచ్చారు.

అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్, ఐపీఎస్ మాట్లాడుతూ.. పోలీసు యూనిఫామ్‌పై ప్రజ లకు అపార విశ్వాసం ఉందని, ప్రతి పోలీసు అధికారి ఆ విశ్వాసాన్ని నిజాయితీ, వృత్తి నైపుణ్యం, మానవీయ దృక్పథంతో నిలబె ట్టాలని అన్నారు. మానవ అక్రమ రవాణాను ఆధునిక బానిసత్వంగా అభివర్ణిస్తూ, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించడం, సమస్వ యంతో పనిచేయడం, సోషల్ మీడియా విని యోగంలో బాధ్యతతో పాటు వ్యక్తిగత గోప్య తను కాపాడుకోవడం అత్యంత అవ సరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సునీతా కృష్ణన్‌ను అకాడమీ డైరెక్టర్ జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జీ కవిత, అసిస్టెంట్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, ప్రొబే షనరీ డీఎస్పీలు, ట్రైనీ అధికారులు పాల్గొ న్నారు.

ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) సవరణ

బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



హైదరాబాద్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) సవరణ బిల్లు 2026కు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలుపుతుదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రాజ్యసభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన వద్దిరాజు నీట్ పరీక్ష రద్దుతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు బీఆర్ఎస్ నివాళులు అర్పిస్తోందని చెప్పారు. నీట్ మృతుల కుటుంబాలకు వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒక పరీక్ష అనేది ఒక ప్రశ్నాపత్రం మాత్రమే కాదని, అది ఒక విద్యార్థి జీవిత లక్ష్యం అని, ఒక కుటుంబం ఎన్నో సంవత ్సరాలుగా పడిన కష్టమని, ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి చెమట, ఒక యువకుడి భవిష్యత్తు అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అలాంటి పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, అక్ర మాలు జరగడం వంటివి చట్టాన్ని ఉల్లం ఘించడం మాత్రమే కాదని, దేశ యువత నమ్మకాన్ని దెబ్బతీయడమని ఆయన వ్యాఖ్యాని ంచారు. నీట్ లీకేజి తర్వాత 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు.

ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివాం ్ణ)సవరణ -2026 బిల్లుపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకు న్న విద్యార్థుల కుటుంబ సభ్యుల శోకం అందరి హృదయాలను కలచి వేసిందన్నారు. అమరులైన విద్యార్థులకు తమ పార్టీ బీఆర్ఎస్ ఘనంగా నివాళులర్పిస్తోందని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తగిన నష్ట పరిహాం ్ంతో పాటు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత ఆకాంక్షల కను గుణంగా స్పందించే పార్టీ బీఆర్ఎస్ అని, నీట్ లీకేజీకి వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి తాము సంఘీభావం ప్రకటించామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ తన పుట్టిన రోజు వేడుకలను కూడా రద్దు చేసుకుని జూలై 24వ తేదీన

హైదరాబాద్ లో విద్యార్థులతో కలిసి నిరసన దీక్షలో పాల్గొన్నారని ఎంపీ వెల్లడించారు. ఛలో పార్లమెంట్ సందర్భంగా విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠాచార్జికి వ్యతిరే కంగా కేటీఆర్ విద్యార్థులతో కలిసి గళమె త్తారని సభకు నివేదించారు వద్దిరాజు. పోలీసుల లాఠీచార్జీ, భాష్పవాయువు ప్రయో గంలో గాయపడిన వారి వైద్య ఖర్చులు ప్రభు త్వమే భరించాలని , విద్యార్థులపై పెల్లెట్స్‌తో కాల్పులు జరిపిన ఘటనలను ప్రభుత్వం తీవ్ర ంగా పరిగణించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకో వాలని ఎంపీ కోరారు.

నీట్ ఆందోళనలు విరమించేందుకు సీజేపీ, విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లకు అంగీకరి ంచిన ప్రభుత్వం .. వాటిని చిత్తశుద్ధితో అమ లు చేయాలని వద్దిరాజు సూచించారు. కొన్నే ళ్లుగా దేశవ్యాప్తంగా ఎన్నో నియామక పరీక్ష లు, ప్రవేశ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకే జీలు జరిగాయని, లక్షలాది మంది విద్యా ర్థులు పరీక్షలు రాసినా, కొద్దిమంది అక్రమా లకు పాల్పడిన కారణంగా మళ్లీ రాయాల్సిన పరిఽ ్థితి రావడం శోచనీయమని ఆయన అన్నారు. విద్యార్థుల సమయంతో పాటు మానసిక స్థైర్యం దెబ్బతినడమే కాకుండా వారి కుటుం బాలకు ఆర్థిక భారం పెరిగుతు ందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 2024 చట్టాన్ని మరి ంత బలోపేతం చేయడానికి ఈ సవరణ బిల్లు ను తీసుకురావడాన్ని ఆయన స్వాగ తించారు.

మేడిగడ్డ బరాజ్‌కు పోటెత్తుతున్న

వరద 85 గేట్లు ఎత్తివేత



జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపా లపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబ టిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ కివరద ప్రవాహంపోటెత్తుతుంది. గురువారం బ్యారేజ్ వద్ద 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపా రుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారణంగా బ్యారే జీకి వరద ప్రవాహం మరింత పెరుగుతు ందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమ త్తం గా ఉండాలని అధికారులు సూచించారు. అవ సరమైతే బయటకు రావొద్దని హెచ్చరించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు భారీ

నిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు భారీ నిధులు విడుదల చేయగా.. 62 లక్షల మందికి లబ్ధి చేకూరనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆగస్టుకు సంబంధించి 62,07,573 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించనున్నట్లు వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలో 11,98,044 మంది లబ్ధిదారులకు గురువారమే రూ.514.42 కోట్ల పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఆగస్టు 1న రూ.2,198.31 కోట్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విడతలో 50,09,529 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ పెన్షన్ల కోసం రూ.70,907.41 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారులకు పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్

పాలిటిక్స్ మంత్రి అనిత



అమరావతి: మాజీ మంత్రి సిదిరి అప్పల రాజుకు పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో ఆమె మాట్లాడుతూ.. పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. జైలు నిబంధనలు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డికి తెలుసునని పేర్కొన్నారు. కానీ కావాలనే ములాఖత్ సమయం పూర్తయ్యాక జైలు వద్దకు ఆయన వెళ్లారని ఆరోపించారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళానికి బల ప్రదర్శన చేసుకుంటూ వైసీపీ అధినేత వెళ్లారని వివరించారు. అయితే జగన్ పర్యటనలో పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. మహిళా ఎస్ఐ పట్ల వైసీపీ నేతలు దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అప్పలరాజు కుమారుడు తప్పు చేసినందుకే కేసు పెట్టారని హోం మంత్రి అనిత గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న తన చెల్లిని పరామర్శించడానికి సమయం ఉండదు కానీ.. హిట్ అండ్ రన్ కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రిని పరామర్శించడానికి మాత్రం సమయం ఉంటుందని ఎద్దేవా చేశారు. వక్ర బుద్ధి..
డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కోసమే వైఎస్ జగన్ ఇదంతా చేశారని వ్యంగ్యంగా అన్నారు హోం మంత్రి అనిత.

సీదిరి అప్పలరాజుతో జగన్

ములాఖత్ నిరాకరణ



శ్రీకాకుళం: వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు.సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. ఈ విషయంపై జైలర్.. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్--అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. కాగా, సీదిరి అప్పలరాజును శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీసులు 2026 జులై 22 సాయంత్రం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో తన కుమారుడి ప్రమేయాన్ని కప్పిపుచ్చడానికి, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు కుట్ర పన్నారన్న ఆరోపణలతో ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చేర్చి అదుపులోకి తీసుకున్నారు.

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు నిందితుడికి

సుప్రీంకోర్టులో చుక్కెదురు



ఢిల్లీ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుల్లో ఒకరైన ఏ9 ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. వెంటనే దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోవాలని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులోని ఇతర నిందితులకు ఇచ్చిన సడలింపులు లేదా ఉత్తర్వులను కిరణ్ కుమార్ రెడ్డికి వర్తింపజేయలేమని ధర్మాసనం తేల్చిచెప్పింది. మద్యం కుంభకోణంలో వచ్చిన నిధులను, నగదును వేర్వేరు మార్గాలకు చేర్చడంలో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి అత్యంత కీలక పాత్ర పోషించారని పోలీసుల విచారణలో తేలింది. అందుకే ఈ కేసులో ఆయన పాత్ర ఇతర నిందితుల కంటే భిన్నమైనదని, సమాజంపై ప్రభావం చూపేంత తీవ్రమైనదని సుప్రీం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నిజాలను బయటకు తీసేందుకు అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.ముందుగా దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోయి కస్టోడియల్ విచారణకు పూర్తిగా సహకరించాల్సిందేనని సూచించింది. లొంగిపోయిన తర్వాతే చట్టప్రకారం కింది కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఆయన పెట్టుకునే రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను కూడా చట్టబద్ధంగా వ్యతిరేకించే హక్కు దర్యాప్తు సంస్థలకు ఉంటుందని కోర్టు వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించడంతో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి అరెస్ట్‌కు లేదా లొంగుబాటుకు మార్గం సుగమమైంది.

పెద్దపులి సంచారం

ఏజెన్సీ ప్రాంతంలో హై అలర్ట్



తూర్పు గోదావరి: జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పెద్దపులి తూర్పు గోదావరి నుంచి ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చేరుకోవడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గోపాలపురం మండలం నుంచి కొయ్యలగూడెం మండలం పరిధిలోని మంగపతిదేవిపేట, మెత్తప్పగూడెం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేడియో కాలర్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, దాని జాడ కోసం ప్రత్యేక బృందాలతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు.రేడియో కాలర్ సిగ్నల్ ప్రకారం.. పులి కేవలం 100 మీటర్ల పరిధిలోనే ఉన్నట్లు గుర్తించినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వర్షం తగ్గిన వెంటనే పులి సంచారాన్ని మరింత స్పష్టంగా ట్రాక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

పులి సంచారం నేపథ్యంలో ఏజెన్సీ పరిసర గ్రామాల ప్రజలను అటవీ శాఖ అప్రమత్తం చేసింది. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పొలాల్లో ఉన్న పశువులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు గుర్తించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

జైలులో ఉన్న సీదిరి అప్పలరాజును

కలిసేందుకు వచ్చిన జగన్‌కు నిరాశ



అమరావతి : ఏపీలోని శ్రీకాకుళం జైలు లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు వచ్చిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు నిరాశే ఎదురయ్యింది . జైలులో అప్పలరాజును కలిసేందుకు సాయంత్రం 5 గంటలలోగా రావాల్సి ఉండగా సమయం మించిపోవడంతో నిబంధనల ప్రకారం ములాకాత్ రద్దయ్యింది. దీంతో జగన్ జైలు బయటే సీదిరి కుటుంబ సభ్యులను పరామర్శించారు.విమానంలో విజయవాడ నుంచి విశాఖకు చేరుకున్న జగన్ కారులో శ్రీకాకుళం జిల్లాకు బయలు దేరారు. దాదాపు నాలుగు గంటలకు పైగా దారిపొడవునా ప్రజలు స్వాగతం పలికారు.

పలు చోట్ల కాన్వాయ్ దిగి ప్రజలతో ముచ్చటించారు. దీంతో జైలు కు ఆలస్యం గా చేరుకున్నారు.

కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న

చంద్రబాబు వైఎస్ జగన్ మండిపాటు




అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుష్ట సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ వైసీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారని విమర్శించారు.
శ్రీకాకుళం జిల్లా అంపోలు జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు రాగా సమయం మించిపోవడంతో జైలు అధికారులు ములాఖత్‌ను రద్దు చేశారు. అనంతరం జైలు బయట సీదిరి కుటుంబ సభ్యులను పరామర్శించి మీడియాతో మాట్లాడారు. సీదిరి అప్పలరాజు కుమారుడు తెలిసి, తెలియక చేసిన ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి చెందితే దాన్ని రాజకీయం కోసం వాడుకుంటూ మాజీ మంత్రిని కుట్రపూరితంగా కేసులు పెట్టి జైలులో వేశారని మండిపడ్డారు.

ప్రమాదానికి కారణమైన చిన్నపిల్లాడి జీవితాన్ని నాశనం చేస్తారా అంటూ చంద్రబాబును ప్రశ్నించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రోడ్డు ప్రమాదం చేయరని అన్నారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకుల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చనిపోతే వారిపై ఎందుకు కేసులు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వారి కో న్యాయం. మరొకరికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. ప్రభుత్వం లోని నాయకులు, కొంతమంది పోలీసులు మాఫీయా నడిపిస్తున్నారని ఆరోపించారు.

ఆ కసితోనే జిల్లాలను అభివృద్ధి

చేస్తున్నాం మంత్రి నారా లోకేశ్



కర్నూలు: రాష్ట్ర విభజన సమయంలో రాజధాని ఎక్కడో చెప్పకుండా మనల్ని గెంటేశారని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ కసితోనే రాష్ట్రంలో అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గురువారం కర్నూలులో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయని అంటే అందులో ఆ శాఖ మంత్రి టీజీ భరత్ కృషి ఎంతో ఉందని తెలిపారు. ఓ పట్టుదలతో తామంతా పనిచేస్తున్నామని అన్నారు. రిలయన్స్, ఫార్మాతోపాటు ఇతర పరిశ్రమలు కర్నూలు జిల్లాకు వస్తున్నాయని ఆయన వివరించారు.పట్టుదలతోపాటు క్రమశిక్షణతో పనిచేయాలని ఈ సందర్భంగా యువతకు మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ మూడు నెలల్లో (90 రోజుల్లో) వస్తుందని ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తనను పత్తికొండలో పోలీసుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారని.. కానీ ప్రజలు, కార్యకర్తలు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.యువగళంలో ఇచ్చిన మాట ప్రకారం..

20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సోలార్ ప్రాజెక్టులు వస్తుంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనిట్‌పై రూ. 13 పైసలు తగ్గించామన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

Edited,Printed,Published and Owend by Mare Chinababu ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001.
Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana.